నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

మంగళవారం 21 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 21, 2023 | KAMAREDDY | పేజీలు : 8 PAGES



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న హోం మంత్రి మహమూద్ అలీ, వేదికపై స్పీకర్ పోచారం, బీఆర్ఎస్ నేతలు

## అభివృద్ధి చేయడమే కేసీఆర్ లక్ష్యం

- మూడు గంటల కాంగ్రెస్ కావాలా? మూడు పంటల కేసీఆర్ కావాలా? ప్రజలు ఆలోచన చేయాలి
- మహిళలకు బీడీ పింఛన్ ఇస్తున్న ఏకైక సీఎం కేసీఆరే..
- ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

వివరాలు 2లో



గర్గుల్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

- రేవంత్ వ్యాఖ్యలపై భగ్గుమంటున్న రైతాంగం
- 10హెచ్‌పీ మోటర్ల భారం ఎవరు మోస్తారని ప్రశ్న
- ధరణి ఎత్తేస్తామంటున్న కాంగ్రెస్‌పై కర్షకుల కన్నెర్ర
- దళారుల రాజ్యం తెచ్చేందుకే కుట్రలు
- పోర్టల్ తీసేస్తే ఆత్మహత్యలే గతి అని ఆవేదన
- హస్తానికి ఓటు.. అభివృద్ధికి చేటు అంటున్న రైతులు

కాంగ్రెస్‌కు ఓటేస్తే బాధలు కొని తెచ్చుకున్నట్లే

# బొక్క బోర్ల పడుడే..




స్వరాష్ట్రంలో సంతోషంగా బతుకుతున్న రైతులను కాంగ్రెస్ పార్టీ ఆగం జేస్తున్నది. ధరణి ఎత్తేస్తామని, కరెంట్ కట్ చేస్తామని అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నది. 24 గంటల కరెంట్ వృథా అని, మూడు గంటల కరెంట్ చాలని, 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలన్నా కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై రైతాంగం ఆగ్రహం వ్యక్తంచేస్తున్నది. 'ఎద్దు, ఎవుసం తెల్వనోళ్లు ఏది వడితే అది మాట్లాడుతుండ్రు. ఒక్కడన్న నాగలి వట్టిండా..? నారు ఏసిండా..? తెలంగాణ అచ్చినంకనే ఎవుసం లైన్ల వడ్డది. ఇప్పుడిప్పుడే మా బతుకులు బాగువడ్తున్నాయ్. మేం సల్లగా బతుకుతుంటే కాంగ్రెస్ లీడర్లు కండ్లల్ల నిప్పులు పోసుకుంటున్నారని' రైతులు మండిపడుతున్నారు. 'అరే పది ఎస్పర్ల మోటర్లు పెట్టమంటున్న రేవంత్‌రెడ్డికి అసలు నెత్తి ఉన్నదా? కొత్త మోటర్లు పెట్టాలంటే ఎంత ఖర్చైతది. ఆ భారం ఎవరు మోస్తారు? కేసీఆర్ పాలనల రైతులకు ఏ రందీ లేదు. పంటలు ఏసేతందుకు ప్రభుత్వమే పైసలు ఇయ్యవట్టే. పండిన పంటలు ప్రభుత్వమే కొనవట్టే. గిదంత జూసి కాంగ్రెసోళ్లకు సోచయిస్తలేదు. అందుకే రైతులకు మంచి సౌలత్‌గా ఉన్న ధరణిని ఎత్తేస్తామంటున్నారు. కరెంట్ కోతలు పెడ్తామంటున్నారు. రైతులను ముంచుతామని అధికారంలకు రాకముందే ఖుల్లాం ఖుల్ల చెబుతున్నారు. మరీ కాంగ్రెస్‌కు ఎందుకు ఓటెయ్యాలె' అని రైతులు ప్రశ్నిస్తున్నారు. మమ్మల్ని కడుపుల పెట్టుకుని చూసుకుంటున్న కేసీఆర్ సారు వెంటే నడుస్తామని, కారు గుర్తుకే మా ఓటు అని స్పష్టంగా చెబుతున్నారు.

– నిజామాబాద్, నవంబర్ 20
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్య పేజీల్లో

## రేవంత్ ఓ బ్రోకర్

- రవీందర్‌రెడ్డి బట్టేబాజ్..
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రూ. 5 కోట్లకు అమ్ముడు పోయిండు
- ముస్లింలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు
- కేసీఆర్‌తోనే మైనారిటీలకు న్యాయం
- మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ
- రవీందర్‌రెడ్డి షర్టు విప్పితే.. బీజేపీ బనియన్ కనిపిస్తది
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

వివరాలు 8లో

## ప్రజల పక్షపాతి సీఎం కేసీఆర్




- రాష్ట్రంలో ఎగిరేది గులాబీ జెండానే..
- నమస్తే తెలంగాణతో రాష్ట్ర క్రిస్టియన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డి.రాజేశ్వర్

వివరాలు 8లో

